జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 17, మార్చి, 2026 11 పేజీలు



# సూరంపేటలో హైటెన్షన్..



- పులి పంజాకు మరో ఆవు బలి
- భయాందోళనలో గ్రామస్తులు
- చర్యలు తీసుకోవడంలో అధికారుల జాప్యం..?





కొడిమ్యాల, మార్చి16,(ప్రజాజ్యోతి) : మండలంలోని సూరంపేట గ్రామ శివారులో పెద్దపులి సంచారం కొనసాగుతోంది. వరుసగా రెండో రోజు పెద్దపులి దాడిచేసి మరో ఆవును చంపిన ఘటన స్థానికంగా భయాందోళన కలిగిస్తోంది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం గంగారం తండాకు చెందిన రైతు ఆవును పెద్దపులి దాడి చేసి చంపింది. ఆ ఘటన మరవకముందే సోమవారం అదే గ్రామానికి చెందిన తేజావత్ మోతీలాల్ అనే రైతు ఆవు కూడా పులి దాడికి గురై మృతిచెందింది. వరుసగా రెండు రోజుల్లో రెండు పశువులు బలవడంతో గ్రామస్తులు భయంతో వణికిపోతున్నారు. అయితే అటవీశాఖ అధికారులు మాత్రం గ్రామస్తులకు జాగ్రత్తలు పాటించాలని సూచించడం తప్ప ఇతర చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పులి సంచారం కొనసాగుతున్నప్పటికీ గ్రామాల్లో రక్షణ చర్యలు, పులిని అదుపులో పెట్టే ప్రయత్నాలు కనిపించడం లేదని వారు అంటున్నారు. పశువులను బయట మేపొద్దని చెప్పడం మాత్రమే సమస్యకు పరిష్కారం కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువులు పొలాల్లో మేత మేయడం సహజమని, కానీ అధికారుల నిర్లక్ష్యం వల్లే పులి దాడులు పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి పులి సంచారాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అటవీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా మృతిచెందిన ఆవు యజమానికి అటవీశాఖ అధికారులు తక్షణ సహాయం కింద రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.



## ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (ప్రజాజ్యోతి ) : సమస్యల పరిష్కారం కోసం ఎంతో దూరం నుంచి ప్రజావాణికి వచ్చి విన్నవించే బాధితులకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. బాధితులు చెప్పిన సమస్యలను ఆలకించారు.. వెంటనే పరిష్కారం అయ్యే దరఖాస్తులపై సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

2

## గ్యాస్ ధరల పెరుగుదలపై సీపీఐ నిరసన





కరీంనగర్ బ్యూరో,మార్చి 16 (ప్రజాజ్యోతి) వంటగ్యాస్ ధరల పెరుగుదల, గ్యాస్ కొరతకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ నగరంలోని గీతాభవన్ చౌరస్తా వద్ద వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కట్టెల పొయ్యితో వంట చేస్తూ, సిలిండర్లను తలపై ఎత్తుకొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలపై ఆర్థిక భారం మోపే విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను కూడా ఆయన ఖండించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. పెట్రోల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళారత్న జాతీయ అవార్డు అందుకున్న నక్క రాజు

బుగ్గారం, మార్చి 16 (ప్రజాజ్యోతి ): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కళాకారుడు నక్క పోచ రాజయ్య (నక్క రాజు)కు "కళారత్న జాతీయ అవార్డు" లభించింది. తిరుపతిలోని జి.ఎస్.కె.ఆర్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన 18వ జాతీయ స్థాయి సాహిత్య సదస్సు, అవార్డుల ప్రధానోత్సవంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు.

2



## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

### లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీక్ష

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి - 16 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

2

# కళారత్న జాతీయ అవార్డు అందుకున్న నక్క రాజు

మొదటి పేజీ తరువాయి

గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో మత్తు పదార్థాల నివారణ, మహిళలు, బాలికల భద్రతపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడు డా. దరువు ఎల్లన్న హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్య వేత్తలు, కళాకారులను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడమే సంస్థ లక్ష్యమన్నారు. సభలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అకాడమీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించండి



మొదటి పేజీ తరువాయి

సమయం తీసుకునే దరఖాస్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. దరఖాస్తులను ఓపిగ్గా పరిశీలిస్తూ సమస్యలు ఆలకిస్తూ బాధితుల్లో జిల్లా కలెక్టర్ భరోసా నింపారు. వృద్ధులు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ స్వయంగా వెళ్లి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 290 దరఖాస్తులు వచ్చాయి. ఇటీవల బాధ్యతలు తీసుకున్న జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని సరికొత్తగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి దరఖాస్తులపై అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కరీంనగర్ ఆర్డీఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు,రిజిస్టర్లను పరిశీలించిన ప్రిన్సిపాల్



మెట్ పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున అకాడమిక్ ఆడిటింగ్ సంబంధించిన వివిధ రిజిస్టర్లు, రికార్డులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను అకాడమిక్ ఆడిట్ త్వరలో జరగనుందని ,అందుకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్లు, మార్కుల రిజిస్టర్లు, బోధనకు సంబంధించి వివిధ రికార్డులు,రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, అన్ని రికార్డులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని బోధనా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవన్న, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ , కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, సత్యశోధన్ , దశరథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## 17న స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపికలు

**కొడిమ్యాల,మార్చి 16,(ప్రజాజ్యోతి):**
స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతి ప్రవేశాలకు సంబంధించి కొడిమ్యాల మండల స్థాయి ఎంపికలను ఈనెల 17న ఉదయం కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి అయిత శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 -2018 జన్మించిన విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో బాలికలకు 50 సీట్లు,బాలురకు 50 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపుతామని తెలిపారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు కొడిమ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను సంప్రదించి ఇతర వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మీరాం నాయక్, బూట్ల రాజమల్లయ్య, భీరయ్య పాల్గొన్నారు.

## శానబండలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

**ఎండపల్లి,మార్చి16, ప్రజా జ్యోతి**
మండలంలోని శానబండ గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ ఆధ్వర్యంలో,పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీ ప్రియ పర్యవేక్షణలో గ్రామంలో 43 ఆవులు(ఎద్దులు),పశువులకు, ,26 గేదెలకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారిని డాక్టర్ శ్రీ ప్రియ మాట్లాడుతూ,ఈ టీకాలు పశువులను వ్యాధి నుంచి రక్షించడమే కాకుండా,వాటిని ఆరోగ్యంగా ఉంచి పాల దిగుబడిని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ ఉప సర్పంచ్ కదారి రజిత , కార్యదర్శి,మారుతి వార్డు సభ్యులు గాదం శ్రావన్ కుమార్ శంకరయ్య ,రవి,మల్లేష్ చంద్ర య్య,పశు వైద్య సిబ్బంది ఎస్ రాజేందర్ ఎల్ఎస్ ఎ నవీన్ కెపి లక్ష్మి ,కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ ఆవుల మమత తిరుపతి,

**ఎండపల్లి,మార్చి16, ప్రజా జ్యోతి**
మండలంలోని ఉండేడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమం లో భాగంగా (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ) వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పథకం కార్మికులతో సోమవారం రోజున ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు,అనంతరం ఉపాధి హామీ కూలీలతో కలిసి పనుల్లో పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో రైతు కూలీలకు, ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సహాయకులు గుంటి శ్రీనివాస్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## కొండాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో గంగాధర్

**మేడిపల్లి,మార్చి16:( ప్రజా జ్యోతి)**
మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మండల ఎంపీడీవో గంగాధర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 30వ తేదీ లోపు అందరూ తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని లబ్ధిదారులకు ఎంపీడీవో సూచించారు. నిర్మాణ దశలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. బిల్లుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఈ వందన, పంచాయతీ సెక్రటరీ ఎస్‌డీ ఇషాక్, వైయస్ శ్రీనివాస్ గౌడ్, కారోబార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం

**కొడిమ్యాల,మార్చి 16,(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రానికి చెందిన ఏదెల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా,మృతుడి కుమారుడు బాబు కూడా గతంలో మరణించడం జరిగింది. కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న బాబుతో పదో తరగతి చదివిన స్నేహితులు కలిసి రూ. 8 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాలెం శ్రీనివాస్, భోగ రవి, వార్డు సభ్యుడు చిట్టిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 420 హామీలు,ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు భారతీయ జనత పార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు.కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం



ఇవ్వాలని,మహాలక్ష్మి పథకం కింద మహిళలకి నెలకి రు .2500 చొప్పున రెండు సంవత్సరాలకు గాను రు. 60,000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి నెలకు రు.4వేల చొప్పున రెండు సంవత్సరాలకు రు.96 వేలు చెల్లించాలని,రైతు భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయల చొప్పున తక్షణమే చెల్లించాలని అన్నారు.కౌలు రైతులకు కూడా రైతు భరోసా చెల్లించాలన్నారు.విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే చెల్లించాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే ప్రకటించాలని పేర్కొన్నారు.ఆసరా పెన్షన్ రు.2000 నుంచి రు .4000 కు తక్షణమే పెంచాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు గుంట రవి ,సింగిరెడ్డి భూమిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయి కృష్ణ, తోట కోటేష్, విలాసాగరం అంజయ్య, ఎడ్ల సురేష్ జక్కుల అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, కుక్కల అంజయ్య, దామెర మధుసూదన్ రెడ్డి, గుండె వెంకటేష్ మొగిలి శంకర్, ఐద మారుతి, బద్దెనపల్లి లచ్చయ్య, ముని, మేకల రాములు, సింగసాని నరేష్, లచ్చయ్య, తిరుపతి, గుంట ఐలయ్య, నెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణఐడీఓసీ లో ఆవిష్కరించిన కలెక్టర్

**వేములవాడ ,మార్చి,16:ప్రజాజ్యోతి.**
అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఎస్ సీ, బీ కాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు.
త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.
కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్



ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు .పనులు మాజీ ఎంపీపీ తో. కలిసి సర్పంచ్ ప్రారంభం

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .లక్ష్యం పూర్. గ్రామంలో .నిర్మిస్తున్న కల్వర్టు పనులను. మాజీ. ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. తో కలిసి.సర్పంచ్ మేకల లావణ్య .జనార్దన్ రెడ్డి లు. సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో . సర్పంచులు మిట్టపల్లి కొమురయ్య. బంగారు రమేష్.ఉప సర్పంచ్ లు తిరుపతి. ధర్మల రవి. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. గ్రామ పాలకవర్గం. తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కుటుంబాన్ని. మాజీ ఎమ్మెల్యే. దాసరి పరామర్శ.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మడిపల్లి కాలనీ.గ్రామ సర్పంచ్. తీగల నాగరాజు .తాత కీర్తిశేషులు తీగల రాజమల్లు .ఇటీవల మృతి చెందాడు .మృతుడి కుటుంబాన్ని .మాజీ ఎమ్మెల్యే .దాసరి మనోహర్ రెడ్డి. సోమవారం రోజున. పరామర్శించి .సంతాపం వెలబుచ్చారు .ఈయన వెంట మాజీ జెడ్పిటిసి .వంగల తిరుపతిరెడ్డి .మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ .సర్పంచి అడిగొప్పుల మోహన్. టిఆర్ఎస్ నాయకులు కనుకయ్య . కుస హరీష్. తూడి మల్లేష్. కుంభం రాజు. తదితరులు ఉన్నారు



## మొలంగూర్ లో 703 సర్వేనెంబర్ ప్రజావాణిలో ఫిర్యాదు.

**శంకరపట్నం మార్చి 16 ప్రజా జ్యోతి** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ ప్రజావాణిలో ఫిర్యాదు సర్వే నెంబర్ 703 లో రోడ్డు పక్కన ఇరువైపులా ఇండ్ల మధ్యలో 21 ఫీట్ల వెడల్పులో దాదాపు 60 మీటర్ల స్థలం పాత రోడ్డు కలదు ఈ చిన్న ముక్కలుగా కలిగి ఉన్న స్థలం చిరు వ్యాపారులు కూరగాయలు అమ్ముకొనుటకు టీ టిఫిన్ నడుపుటకు చికెన్ సెంటర్ ల కొరకు చిన్న చిన్న మెకానిక్ దుకాణాల కోసం నిరుపేదలకు రేకుల షెడ్డు వేసుకొనుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరుతున్నారూ అలాగే ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని భూ అక్రమ దారులు నుంచి కాపాడాల్సిందిగా పలుమార్లు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లగా వారి ఆదేశాలతో ప్రభుత్వ భూమి గుర్తించి హద్దులు నిర్ణయించడం కూడా జరిగింది వీటన్నిటిని నిరుపేదలకు దుకాణాల సముదాయాల కోసం పాత తవ్వను కేటాయిస్తూ వారికి రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు



# గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి , మార్చి – 16 (ప్రజాజ్యోతి)** పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పెంపకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బందిపూ26పటీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పశు వైద్య,పూశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,పూశు వైద్యపూబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అజరామరుడు,పొట్టి.శ్రీరాములు.

**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
పొట్టి.శ్రీరాములుమద్రాస్( చెన్నై)లోజన్మించారు16మార్చి1901వసంవత్సరంలో జన్మించారు. ఉమ్మడిమద్రాస్,రాష్ట్ర నుండి ప్రత్యేకఆంధ్రరాష్ట్రంకొరకు58రోజులఆమరణనిరాహార దీక్ష చేసి రాష్ట్రసాధనలోకీలకపాత్రపోషించారు.గాంధీజీస్ఫూర్తితో,రైల్వేఉద్యోగాన్నివదిలేసి,శబర్మతి,ఆశ్రమంలోచేరరు.మద్రాస్,రాష్ట్రంనుండిప్రత్యేకఆంధ్రరాష్ట్రం,తెలుగుమాట్లాడువారుకొరకు1952 అక్టోబర్19ననిరాహారదీక్షప్రారంభించారు.
ఉమ్మడిమద్రాస్,రాష్ట్రంలో,తెలుగువారి కోసం తెలుగు మాట్లాడే వారి కొరకు ఒక రాష్ట్రం కావాలని పోరాటంచేసిఅశ వులుబాసినమహనీయులుపొట్టి.శ్రీరాములు.58రోజులదీక్ష,తర్వాత15వ,డిసెంబ ర్,1952రోజునమరణించారు....
ఆంధ్రరాష్ట్రం1953అక్టోబర్1నఏర్పడింది.ఆయన చేసిన నిస్వార్థ త్యాగానికితెలుగుప్రజలుతెలుగుభాషాభిమానులు ,వారిజ్ఞాపకంగాజయంతోత్సవాలను,జరుపుకుంటున్నారు.

## అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు బీరువాను అందించిన1988బి89 పదో తరగతి పూర్వ విద్యార్థులు



**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 16**
రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1988బి89 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకంగా వారు చదువుకున్న పాఠశాలకు బీరువాను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో మా తోటి సోదర,సోదరిలకు,వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, గ్రామంలో, మండలంలో ఉన్నటువంటి నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చిన కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఎవరికి ఏ ఆపద వచ్చిన మాకు తెలపాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం, ఓదెల వేణుగోపి, ధరణి శ్రీనివాస్, పెంద్రు శ్రీనివాస్ రెడ్డి, గరిమెళ్ళ సురేష్, బోడకుంట శ్రీనివాస్, ఇండిబెల్లి రవీందర్, కారు శ్రీనివాస్, జమ్ముల నాగలక్ష్మి, మేకల అరుణ, ఇండిబెల్లి రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి మంతెన నర్సింగ్. 31వ డివిజన్ కౌన్సిలర్ ను. అప్పన్నపేట మేర కుల సంగం అడపా సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు

**పెద్ద పెల్లి ప్రజాజ్యోతి మార్చి 16**
పెద్దపల్లి జిల్లా మండలం అప్పన్నపేట గ్రామంలో మేరు కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 31వ వార్డులో కౌన్సిలర్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన మంథని నర్సింగ్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో. మేర సంగం నాయకులు. మంతెన లక్ష్మి రాజం. మాడిశెట్టి సదానందం. ఆడపా నర్సింగం. కీర్తి సత్యం. అడపా సంతోష్.అడపా సుధాకర్. ముప్పిడి శ్రీనివాస్. అడుప రాజక్క. ముప్పిడి లక్ష్మి. అడప హారిక. అడపా కనకతరా అడప శాంత..అడపా కేదారీ. ఆడప లక్ష్మీరాజం. అడప శంకరయ్య. అడపా రవీందర్. తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల మందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

**గంభీరావుపేట మార్చి 16 (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సోమవారం రోజున గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో వైఫల్యం చెంద్ది ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కార్యదర్శిలు దుర్గేష్ యాదవ్ రాజు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ ఆంజనేయులు దేవయ్య కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ దేవరాజు రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లం రాజు తిరుపతి ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ శివ చంద్రం యాదవ్ తిరుపతి నవీన్ నాయకులు పాల్గొన్నారు.




## బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా నరేంద్ర చారి నియామకం

**ముస్తాబాద్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):**
బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా నరేంద్ర చారిని నియమించారు. ఈ నియామకాన్ని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య , ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ మరియు బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ ప్రకటించారు.
ఈ సందర్భంగా నరేంద్ర చారి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బీసీ సమాజాన్ని జాగృతం చేసే దిశగా ఈ బాధ్యతలను అప్పగించిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కి, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ కి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ బీసీల హక్కుల కోసం సోషల్ మీడియా వేదికగా పనిచేస్తానని ఆయన తెలిపారు.




## బదనకల్ గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గానికి ఘన సన్మానం

**ముస్తాబాద్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):**
బదనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకట్రావు గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు, గ్రామ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.
ఈ సందర్భంగా సురభి వెంకట్రావు మాట్లాడుతూ, సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత కేవలం మూడు నెలల వ్యవధిలోనే సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామంలోని సమస్యలను గుర్తించి, గ్రామ సిబ్బందికి తెలియజేస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులను వేగంగా పూర్తి చేస్తున్నారని కొనియాడారు. ప్రజల మన్ననలు పొందుతున్న వారి సేవలను అభినందించారు.
అలాగే గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయం ఎప్పుడైనా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ బదనకల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న ప్రయత్నాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, తుపాకుల రవి గౌడ్, మా రెడ్డి వెంకట్ రెడ్డి, యాదగిరి గౌడ్, శరత్ గౌడ్, శ్రీనివాస్, సౌమ్య, అనూష, కనుక లక్ష్మీ, వార్డు మెంబర్లు, గ్రామ సిబ్బంది, సీనియర్ నాయకులు కొమ్మట వెంకటయ్య, కొమ్మట పోచయ్య, వేణుగోపాలరావు, బెరుగు నవీన్ తదితరులు పాల్గొని శాలువాలతో సత్కరించారు.



## బాలనగర్‌లో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం



**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బాలానగర్ లో సోమవారం జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం వల్ల పాడి పరిశ్రమ లాభసాటిగా ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డి. అభిలాష్, పశువైద్య సిబ్బంది శంకర్, రాజేందర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి మరియు స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల కృషితోనే గ్రామం పరిశుభ్రం



**గంగాధర మార్చి 16:(ప్రజా జ్యోతి)**
గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సర్పంచ్ డీకొండ బాబాలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులను సత్కరించరు. ఈ సందర్భంగా సర్పంచ్ ఢీకొండ బాబా లక్ష్మి మాట్లాడుతూ...పారిశుధ్య కార్మికుల కృషితోనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, వారి సేవలు గొప్పవని ఆమె కొనియాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ పంచాయతీ కార్మికులను గౌరవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హోమోసెక్స్ పేరుతో పిలిచి వ్యక్తిపై దాడి నగదు,సెల్‌ఫోన్ దోచుకున్న ముగ్గురు అరెస్ట్

**కరీంనగర్ క్రైం,మార్చి 16,ప్రజాజ్యోతి:**
హోమోసెక్స్ చేయమని పిలిచి వ్యక్తిపై దాడి చేసి నగదు,మొబైల్ ఫోన్ లాక్కున్న ముగ్గురు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన రమిల్లా కృష్ణమూర్తి (38) తన మొబైల్ ఫోన్‌లో "గ్రైండర్" యాప్ ద్వారా కొంతమందితో పరిచయం ఏర్పరుచుకున్నాడు.ఈ క్రమంలో జుమైర్ అనే వ్యక్తి ఫోన్ చేసి హోమోసెక్స్ చేయాలని,మసాజ్ చేయాలని చెప్పి డబ్బులు ఇస్తానని చెప్పడంతో బాధితుడు ఈనెల 13న కరీంనగర్‌కు వచ్చాడు.తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద కలిసిన వ్యక్తి అతన్ని బొమ్మకల్ బైపాస్ సమీపంలోని నటరాజ్ ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లాడు.అక్కడ మరో ఇద్దరు వ్యక్తులు వచ్చి బాధితుడిపై దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.1,500 నగదు,మొబైల్ ఫోన్ లాక్కొని పరారయ్యారు.బాధితుడు మరుసటి రోజు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.సోమవారం ఉదయం తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితుల్లో ఒక మైనర్ బాలుడు ఉండగా, సయ్యద్ అబ్బాస్ అలియాస్ ఆర్బాస్,మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి బాధితుడి మొబైల్ ఫోన్, రూ.1,500 నగదు, మూడు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు,ఈ కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ నిరంజన్ రెడ్డి,పోలీసు బృందాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించి నగదు బహుమతులు ప్రకటించారు.



## రూ. 21.50 లక్షలతో కొత్త వాహనాల కొనుగోలు:

## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు







**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి,మున్సిపాలిటీలోకొత్తట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్ ప్రారంభం.
మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు మరియు వాటర్ ట్యాంకర్ ట్రాలీని సోమవారం, మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు మున్సిపల్ కమిషనర్ మరియు పాలకవర్గ సమక్షంలో ప్రారంభించారు. సుమారు 21.50 లక్షల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలో మున్సిపాలిటీకి ఇప్పటివరకు 6 ట్రాక్టర్లు ఉండగా, చెత్త సేకరణకు మరిన్ని వాహనాలు అవసరమని గుర్తించి వీటిని సమకూర్చుకున్నామని పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త పాలక వర్గం ఏర్పడిన తర్వాత పట్టణంలో ప్రధానమైన శానిటేషన్ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ఈ వాహనాలు కొనుగోలు చేశామని వివరించారు. మరో కౌన్సిలర్, తుమ్.మధు మాట్లాడుతూ కొత్త పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ అందరి సహకారంతో పట్టణాన్ని మరిన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాల్గొన్నారు.

## మిడ్ మానేరు పంపు గ్రామాల సమస్యలుతీర్చాలి.బుర్ర.శేఖర్ గౌడ్. వేములవాడఅర్బన్బి జెపి.అధ్యక్షుడు



**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
వేములవాడ అర్బన్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు వేములవాడ అర్బన్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చనందున భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రభుత్వానికి గుర్తు చేసే విధంగా ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మిడ్ మానేరు ముంపు గ్రామానిర్వాసితులకు ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ,మిగతా పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న రేవంత్ రెడ్డి గారు ముంపు గ్రామాలలో నిద్ర చేసి చెప్పడం జరిగింది అధికారంలోకి వచ్చిన తర్వాత అవి మరిచినారు కావున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికి ఒకటే హెచ్చరిస్తున్నాం మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించకుండా ఐదు లక్షల నాలుగు వేలు ఇవ్వకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, యువమోర్చా రాష్ట్ర నాయకులు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్, ఆరేపల్లి ఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్ ,ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, సీనియర్ నాయకులు చల్ల నరసయ్య, రేగుల పరుశురాం, పోచంపల్లి భాను కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ మండల కార్యదర్శి కొలనూరి సంజీవరెడ్డి, చొక్కాల మధు అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్ నాయకులు పెరంగాని మల్లేశం, ముదాం శ్రీనివాస్ చొక్కాల ప్రశాంత్, చర్ల దేవరాజ్, కంసాని రాము, వికాస్, గొడుగు మహేష్, దామోదర్ రెడ్డి

## ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**తిమ్మాపూర్,మార్చి 16 (ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోయిందన్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, యువ వికాస్, చేయూత వంటి హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజల కు అండగా నిలుస్తుందని, ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఆరూ గ్యారెంటీ ల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి, మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి, సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్ ,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు, రాఘవ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో శ్రీరామ నవమి వేడుకలకు శ్రీకారం

## భీమేశ్వర స్వామి మండపంలో పోస్టర్ ఆవిష్కరణ



**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు ఆహ్వాన పత్రికను ఈరోజు శ్రీ భీమేశ్వర స్వామి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని,ఆలయ, ఈ.వో శ్రీమతి.ఎల్. రమాదేవి, భక్తుల సమక్షంలో విడుదల చేశారు.
ఈ పోస్టర్ ఆవిష్కరణ ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జకాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ అర్ధనగ్న నిరసన ఎంఆర్ఓకు వినతిపత్రం



**ముస్తాబాద్, మార్చి 16**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంఆర్ఓ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా నాయకులు ఏళ్ల గిరిధర్ రెడ్డి, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, మహేష్, గూడ బాల్ రెడ్డి, మీస స్వామి, అనిల్, దీటి సత్యం, సత్యం రెడ్డి, వార్డు మెంబర్ వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, పెద్దురి శ్రావణ్, కర్ణాకర్, వెంకటేష్ తదితర బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ ముందస్తు అరెస్ట్



**శంకరపట్నం మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఈరోజు మధ్యాహ్న భోజనం వర్కర్లు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లడానికి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు జిల్లా కార్యదర్శి కొండ రజిత గార్లను అరెస్టు చేయడం దుర్మార్గమని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా కొడిగ్రుడ్ల ధరలు లేనందున కొడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి. పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించాలి. మనిపెస్టోలో పెట్టినవిధంగా పదివేలు వేతనాలు పెంచాలని ఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడితే వెళ్లకుండా పోలీస్ వాళ్లు నిన్న రాత్రి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

## వేములవాడలో అమరజీవికి ఘన నివాళి:

## పాల్గొన్న మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్.

**వేములవాడ,మార్చ్,16:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ హాజరై, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సమరయోధుడిగా క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల్లో పాల్గొన్న మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తెలుగు భాష మాట్లాడే వారందరికీ ఒకే రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షతో 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అశువులు బాసిన ఆయన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకుప్రాణత్యాగం చేసిన అమరజీవి ఆశయాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని రమేష్ అన్నారు. ఈకార్యక్రమంలో,ఆర్యవైశ్యసంఘము,మాజీఅధ్యక్షులు,సిద్ధంశెట్టి,వేణు,కట్కూరి.శ్రీనివాస్,కటకం.శ్రీనివాస్,నగుబోతు.రవీందర్,పలువురునాయకులుస్థానికులు పాల్గొన్నారు.



## జఇల్లంతకుంట మండల కేంద్రంలో బీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

**ఇల్లంతకుంట మార్చ్16(ప్రజాజ్యోతి)**
రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం బస్టాండ్ పక్కన బీటీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు వేసవికాలంలో చల్లని మంచినీరు అందించాలనే సంకల్పంతో చలివేంద్రం ప్రారంభించిరూ ఈ సందర్భంగా బీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడాతూ ఇల్లంతకుంట మండలానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు వేసవి కాలంలో దప్పికతో ఇబ్బందులు పడొద్దని ప్రజలకు చల్లని సురక్షిత మినరల్ త్రాగు నీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 16 సంవత్సరాలనుండి చలివేంద్రం పెట్టి జలప్రసాదం అందిచటం చాలా సంతోషంగా ఉందన్నారు, నా ప్రజలకు ఎల్లపుడు బీటీఆర్ ఫౌండేషన్ సేవలాందిస్తూనే ఉంటుందన్నారు. ఈ జల సేవా కార్యక్రమంలో బొల్లారం.ప్రసన్న కుమార్, ఎర్రోజు . సంతోష్, సాదుల.నిరంజన్, బోయిని.రంజిత్, బొల్లం.రాంసాగర్, గజ్జల.శ్రీనివాస్, అంతగిరి.అనిల్, ఎల్లేంకి.శ్రీనివాస్, పయ్యావుల.నవీన్, సందవేని.శేఖర్, కట్నపెల్లి.రవీందర్ రెడ్డి, భూమల్ల.ప్రశాంత్ , అంతగిరి. సురేష్, బొంగొని.శ్రీనివాస్, జక్కుల. శ్రీనివాస్, గుంటి.మహేష్ , అకుల.రాజమల్లు, రమణారెడ్డి, వేణు రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను. . ప్రభుత్వం నెరవేర్చాలి.

**బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్.**



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని .వెంటనే అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరు సంపత్ కుమార్. ఆధ్వర్యంలో సోమవారం రోజున. తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వర్ రావుకు. వినతి పత్రం అందజేశారు. మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలని
. నిరుద్యోగ భృతి ..వృద్ధాప్య పెన్షన్. కళ్యాణ లక్ష్మి. రైతు భరోసా. తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి రాములు .నాయకులు ధూప సాయి .ఎనగందుల సంతోష్ మర్రి పర్వతాలు. శివ వేణ కుమార్ .నామని రవీందర్. తదితరులు ఉన్నారు.

## కాలువ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన రైతులు

**ఇల్లంతకుంట మార్చ్ 16(ప్రజా జ్యోతి )**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని రంగనాయకసాగర్ నుండి తాడూరు వరకు 11/4. 11/5. 11/6.కాలువ నిర్మాణపనులకు అదనపు నిధులు మంజూరు అయినందున బొటిమిడపల్లె దాచారం పెద్దలింగాపూర్ రామోజీపేట బస్వాపూర్ బద్దెనేపెల్లి అంకుషాపూర్ గ్రామాలలో వెంటనే అదనపు భూసేకరణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ గారికి పెద్దలింగాపూర్ రైతులు సోమవారం రోజు వినతిపత్రం సమర్పించగా కలెక్టర్ గారు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ కు ఆదేశాలు జారీచేశారు ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు కలెక్టర్ ని కలిసిన వారిలో కేతిరెడ్డి నవీన్ రెడ్డి అమ్ముల అశోక్ యాదవ్ జంగిటి మోహన్ కౌటం రవి ఈర దేవరాజు వయ్యారుల కేశవ్ తదితరులు పాల్గొన్నారు



# ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలి

**ఆశా వర్కర్ల 48 గంటల నిరవధిక ధర్నా**



**కరీంనగర్ టౌన్,మార్చి 16( ప్రజాజ్యోతి )**
ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి అవసరమైన నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో మహిళలను రోడ్లపై ధర్నాలకు దిగే పరిస్థితి తీసుకువచ్చిందని విమర్శించారు. ఆశా వర్కర్లు నెలల తరబడి జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అణిచివేత చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేల అంత్యక్రియల ఖర్చులు, ప్రమోషన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రసూతి సెలవులు, ఆదివారం మరియు పండగ సెలవులను ప్రకటిస్తూ వెంటనే జి.ఓలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఎఎన్సి, పీఎన్సి టార్గెట్లను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు, పీఆర్సీ ఏరియర్లు, లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల విధులు తదితర పనులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లతో ఎన్‌సీడీ ఆన్‌లైన్ పనులు చేయించరాదని, స్పుటం డబ్బాలు మోయించరాదని తెలిపారు. ఫిబ్రవరి నెల పారితోషికాలు తక్షణమే చెల్లించి భవిష్యత్తులో జీతాలు సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాల్వ సారిక, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, రజిత, సరిత, లత, జిల్లా సహాయ కార్యదర్శులు సుమలత, శ్యామల, సరోజన, లావణ్య, సుమ తదితరులు పాల్గొన్నారు. సుమారు 300 మంది ఆశా వర్కర్లు ధర్నాలో పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**ఆరు నెలల పది రోజులకు**

**రూ.3,85,202 ఆదాయం**



**ఇల్లందకుంట, మార్చి 16:(ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మరియు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి. సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగింది.
ఈ సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ 25 నుంచి నేటి వరకు, అనగా ఆరు నెలల పది రోజుల కాలానికి గాను దేవస్థానం హుండీ ద్వారా మొత్తం రూ.3,85,202 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం కార్యదర్శి, నిర్వహణ అధికారి కే. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఆలయ రీనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు మరియు కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషశీ వంశీదరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజేందర్ తదితరులు సహకరించారు.
జమ్మికుంటకు చెందిన శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు కూడా హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.
అలాగే ధర్మకర్తలు రమేష్, కిరణ్, చిరంజీవి, రామ్ రెడ్డి, నగేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రాజేందర్, నారాయణరెడ్డి మరియు ఇతర ఆలయ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రశాంతంగా, నియమ నిబంధనల ప్రకారం నిర్వహించబడినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## ఎంపీఓహరిప్ మహమ్మద్.కు ఘన సన్మానం.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ లో .ఎం పి ఓ గా విధులు నిర్వహిస్తూ .పెద్దపల్లి జిల్లాకు. డిప్యూటేషన్ పై వెళ్లిన .హరి పూమహమ్మద్ను. ఎంపీడీవో కలికోట .రామ్మోహన్ చారి. ఆధ్వర్యంలో .మండల పరిషత్ లో. ఏర్పాటు చేసిన సమావేశంలో .సోమవారం రోజున .శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో .సూపరెంటెంట్ శ్రీధర్ .సీనియర్ అసిస్టెంట్ రంగు రవి .జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. టైపిస్ట్ లక్ష్మణ్ .గ్రామ సెక్రటరీలు కంప్యూటర్ ఆపరేటర్లు. తదితరులు పాల్గొన్నారు.



## విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



**కరీంనగర్ టౌన్,మార్చి 16( ప్రజాజ్యోతి )**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని బీజేవైఎం నాయకుడు, న్యాయవాది నక్క ప్రమోద్ డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ "అభయహస్తం" కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించడం అవసరమని పేర్కొన్నారు.యువ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఐదేళ్ల లోపు ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5,000 గౌరవ భృతి, ప్రత్యేక శిక్షణా సంస్థ ఏర్పాటు, బార్ కౌన్సిల్‌కు ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులు కేటాయించాలనే హామీలు ఇప్పటివరకు అమలుకాలేదని అన్నారు.అర్బన్ నక్సలైట్ల ప్రభావంతో రూపొందినట్లు ఆరోపణలు ఉన్న విద్యా కమిషన్ నివేదికను ప్రభుత్వం బహిష్కరించి, జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని నక్క ప్రమోద్ కోరారు.

# హెచ్‌టీ సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ



**కరీంనగర్ టౌన్,మార్చి 16 (ప్రజాజ్యోతి)**
వినియోగదారులకు హెచ్‌టీ 11 కేవీ, 33 కేవీ ఆపై వోల్టేజి విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను అమలు చేస్తున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. ఈ విధానం ద్వారా ఇప్పటివరకు 18 హెచ్‌టీ 11 కేవీ, 33 కేవీ సర్వీసులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.హెచ్‌టీ 11 కేవీ, 33 కేవీ ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరు ప్రక్రియను మరింత సరళీకృతం చేయడానికి సర్కిల్ కార్యాలయం, కార్పొరేట్ కార్యాలయాల్లో హెచ్‌టీ మానిటర్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 11 కేవీ వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ కార్యాలయంలోని ఏడీఈ కమర్షియల్ అధికారి పర్యవేక్షిస్తారని, 33 కేవీ ఆపై వోల్టేజి దరఖాస్తులను కార్పొరేట్ కార్యాలయంలోని ఏడీఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని పేర్కొన్నారు.

ఈ కొత్త విధానం ప్రకారం వినియోగదారులు టీజీఎన్‌పీడీసీఎల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్‌టీ దరఖాస్తులు (టీజీ ఐపాస్‌లో నమోదు కానివి) నమోదు చేసుకుంటే కొత్త అప్లికేషన్ నంబర్ (ఖ×ణ) ఉత్పత్తి అవుతుంది. అనంతరం ఆ దరఖాస్తులు సంబంధిత సర్కిల్‌ల డాష్‌బోర్డులో కనిపిస్తాయని, ఏడీఈ కమర్షియల్ అధికారులు ప్రతిరోజూ వాటిని పర్యవేక్షిస్తారని వివరించారు.దరఖాస్తులు నమోదు అయిన తర్వాత 11 కేవీ, 33 కేవీ ఆపై వోల్టేజి దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కోసం పంపిస్తారు. సర్కిల్ కార్యాలయ ఫీల్డ్ సిబ్బంది ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాలపై స్థలాన్ని పరిశీలిస్తారు. 33 కేవీ మరియు ఆపై వోల్టేజి ఎస్టిమేట్లకు కార్పొరేట్ కార్యాలయం అధికారులు అనుమతులు ఇస్తారని తెలిపారు.33 కేవీ ఆపై వోల్టేజి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్‌లోని సీఈ కమర్షియల్, ఆర్‌ఏసీ/టీజీట్రాన్స్‌కో అధికారులకు ఫీజిబిలిటీ పరిశీలన కోసం పంపిస్తారని చెప్పారు.11 కేవీ వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటే రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతాయని, సాధ్యంకాకపోతే కారణాలను రెండు రోజుల్లోపే వినియోగదారులకు ఎస్ఎంఎస్ రూపంలో తెలియజేస్తారని తెలిపారు. అలాగే 33 కేవీ మరియు ఆపై వోల్టేజి దరఖాస్తులను అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిర్ణయించిన కాలవ్యవధిలో మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

సింగిల్ విండో వ్యవస్థ వల్ల సర్వీసుల మంజూరు వేగవంతం కావడంతో పాటు వినియోగదారులు కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉంటుందని తెలిపారు. దరఖాస్తుల స్థితిగతులను ఎస్ఎంఎస్ ద్వారా వినియోగదారులకు నిరంతరం తెలియజేయడం వల్ల పారదర్శకత పెరుగుతుందని వివరించారు.

# 6 గ్యారంటీల అమలు చేయాలని బీజేపీ నిరసన

**భీమారం,మార్చి16:( ప్రజా జ్యోతి)**
భారతీయ జనతా పార్టీ భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.గడిచిన రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు.అలాగే సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా భీమారం మండలంలోని పలు గ్రామాల్లో పంట మార్పిడి విధానంలో సాగు చేసిన యాసంగి మొక్కజొన్న పంటకు సరైన మార్కెట్ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యాసంగి మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి పంటను కొనుగోలు చేయాలని బీజేపీ మండల శాఖ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, సర్పంచ్ నివేదిత మనోజ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాము, లింగం గౌడ్, ఉపాధ్యక్షులు తిరుపతి, సాయి రెడ్డి, సంతోష్, సీనియర్ నాయకులు రెబ్బస్ మల్లయ్య, రాపర్తి రమేష్, బాలసాని మహేష్, పెద్ది మధు, జవ్వాజి నరేష్, నాగేష్, శ్రీధర్, శేఖర్, పులి రమేష్, గంగారెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లి వంశీ, బద్దం జలపాతి రెడ్డి, బొడ్డు బక్కన్న, అనిల్ రావు, వేంపల్లి మధు, సత్యపాల్, శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# రికార్డులు,రిజిస్టర్లను పరిశీలించిన ప్రిన్సిపాల్

**మెట్ పల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున అకాడమిక్ ఆడిటింగ్ సంబంధించిన వివిధ రిజిస్టర్లు, రికార్డులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా 2024–2025 ఆర్థిక సంవత్సరానికి గాను అకాడమిక్ ఆడిట్ త్వరలో జరగనుందని ,అందుకు సంబంధించిన అటెండెన్స్



రిజిస్టర్లు, మార్కుల రిజిస్టర్లు, బోధనకు సంబంధించి వివిధ రికార్డులు,రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, అన్ని రికార్డులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని బోధనా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దేవన్న, కళాశాల అకాడమిక్ కో– ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ , కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, సత్యశోధన్ , దశరథం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

**చొప్పదండి, మార్చి 16 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని 122 మందికి వైద్య పరీక్షలు చేశారు.తగిన మందులు ఉచితంగా అందజేసి, ఆరుగురి రక్త నమూనాలు జిల్లా ఆసుపత్రికి పంపించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన, డాక్టర్ సురేందర్, డాక్టర్ రమణారావు, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్వైజర్లు శ్రీదేవి, జకీర్ తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి పీహెచ్‌సీలో నేడు స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రత్యేక వైద్య శిబిరం

**మేడిపల్లి,మార్చి16:( ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ రమ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఉదయం 9:30 గంటల నుండి జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పిల్లల వైద్యం, దంత వైద్యం, ఆర్థోపెడిక్, కంటి వైద్య నిపుణులు అందుబాటులో ఉండి రోగులను పరీక్షించనున్నారు.మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# గోవుల అక్రమ రవాణా అరికట్టాలి




**మేడిపల్లి: మార్చి 16(ప్రజా జ్యోతి)**
మేడిపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. హిందువుల విశ్వాసానికి ప్రతీకగా భావించే గోవులను కాలేబాలాలకు తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు పోలీసులను కోరారు. అలాగే పాడిపశువుల రక్షణ కోసం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిట్యాల సురేష్, పార్లమెంట్ కో–కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోస్కి మదు, సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి, మామిడి ధర్మారెడ్డి, బత్తుల రమేష్, సర్పంచులు లక్ష్మీపతి, మండల నాయకులు హన్మాండ్లు, మ్యాకల రాజు, అదే రమేష్, హన్మంతా చారి, బండ గణేష్, చందా రమేష్, బొడ్డు మహేష్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్ ప్రారంభం



**కొడిమ్యాల, మార్చి 16,(ప్రజాజ్యోతి):**
మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల సైబర్ సెక్యూరిటీ బూట్‌క్యాంప్ సోమవారం ప్రారంభమైంది. సైబర్‌వాల్‌నెట్ హైదరాబాద్ సీఈఓ రాకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ భద్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డా. కె. శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరికి సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞానం ఎంతో అవసరమని,విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ శిక్షణలో సిద్ధాంతంతో పాటు ప్రాక్టికల్ ల్యాబ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ మంథని, సిరిసిల్ల, వాగేశ్వరి తదితర కళాశాలలతో కలిపి మొత్తం 183 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెడ్ లు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్

**వీణవంక, మార్చ్ 16 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్‌కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స కోసం ఇప్పటికే దాదాపు రూ.12 లక్షల వరకు ఖర్చు కావడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సాధారణ పరిస్థితుల్లోనే జీవనం సాగించే ఈ కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండబోయిన రమేష్ యాదవ్ మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వయంగా వారి ఇంటికి వెల్లి, నేరెళ్ల శ్రీరామ్‌కు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీరామ్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు.



రమేష్ యాదవ్ చూపిన మానవత్వానికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కష్టసమయంలో సహాయం చేసి ఆర్మీ జవాన్ గొప్ప మనసు చూపారని ప్రశంసించారు

## సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం

**గంభీరావుపేట మార్చి 16 ( ప్రజా జ్యోతి) :** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామపంచాయితీలో గల మూడు అంగన్వాడి సెంటర్లలో గల 20 మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు మరియు 10 మంది చిన్నారులకు గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన, అన్నప్రాసన కార్యక్రమం సోమవారం రోజున గ్రామంలో రైతు వేదికలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి పాల్గొని వారు మాట్లాడుతూ,గర్భవతులు పోషకాహారం అకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు తినాలని, మనసికంగా ప్రశాంతంగా ఉండాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి. రేణుక, , కార్యదర్శి రీతు, ఏఎన్ఎం హేమలత,, భారతి, వార్డు మెంబర్లు జ్యోతి, శిరీష, ఉప సర్పంచ్ సుదర్శన్ . తల్లులు అంగన్ వాడి టీచర్లు అంజలి, పద్మ, మరియు ఆయాలు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయండి

**టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి మహేందర్ రావు....**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చ్ 16 ( ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు ఎస్ ఎస్ ఏ యు ఆర్ ఎస్ కే జి బి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డు మంజూరు చేయాలని మరణించిన వారికి ఎక్స్ క్రేసియా అందించాలని యుటిఎఫ్ ఉద్యోగుల సంఘం మూడు దశల మహా ధర్నాను భాగంగా రెండవ రోజు కలెక్టరేట్ల వద్ద ధర్నా చేసినట్టు జిల్లా అధ్యక్షుడు గండమనేని మహేందర్ రావు ,కార్యదర్శి జె రాజు ,రమేష్ లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో దాదాపు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. సమ్మె కాలం జీతాన్ని వెంటనే మంజూరు చేయాలని నాన్ ఫైనాన్స్ డిమాండ్లను తీర్చాలని బట్టి విక్రమార్క మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా కోరారు .ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 20న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉంటుందని అధ్యక్షుడు పేర్కొన్నాడు. సర్వ శిక్ష అభియాన్ జాక్ అధ్యక్షుడు ఈ పప్పుల దేవయ్య మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని దాదాపు 18వేల ఉద్యోగుల మాట నిలబెట్టుకుని హామీని అమలుపరచాలని ఒక ప్రకటనలో కోరారు. నాన్ ఫైనాన్స్ అమలు చేస్తామని మర్చిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఎంఐఎస్లు ,ఆర్ఎస్, కేజీబీ కార్యకర్తలు ఉపేందర్ ,ఖయ్యూం దేవరాజు, జయ ,నరేష్, తిరుపతి ,చందన్, సలీం చందన్ మంగ పద్మ ,లక్ష్మీపతి పాల్గొన్నారు



## కళారత్న జాతీయ అవార్డు అందుకున్న నక్క రాజు

**బుగ్గారం, మార్చి 16 (ప్రజాజ్యోతి ):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన కళాకారుడు నక్క పోచ రాజయ్య (నక్క రాజు)కు "కళారత్న జాతీయ అవార్డు" లభించింది. తిరుపతిలోని జి.ఎస్.కె.ఆర్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన 18వ జాతీయ స్థాయి సాహిత్య సదస్సు, అవార్డుల ప్రధానోత్సవంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు.

మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం, సమాజంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవలను గుర్తించి అవార్డు ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో మత్తు పదార్థాల నివారణ, మహిళలు, బాలికల భద్రతపై కూడా అవగాహన కా ం ్ య ్ర క ్ వ ా ల ు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడు డా. దరువు ఎల్లన్న హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్య వేత్తలు, కళాకారులను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడమే సంస్థ లక్ష్యమన్నారు.

సభలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అకాడమీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ఎండపల్లి,మార్చి 16, ప్రజా జ్యోతి** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులు జాడి లక్ష్మి భూమయ్యతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల కోసం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్విండో చైర్మన్ రాజిరెడ్డి ఏఎంసి డైరెక్టర్ సింగతి శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే జితేందర్, దర్శనాల లక్ష్మణ్, జాడి సంపత్ జాడిదేవేందర్ తదితరులు పాల్గొన్నారు,కాగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## గడి గురుజులు భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలి

**- 28వ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్**



**కోరుట్ల మార్చి 16 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో గల చారిత్రక కట్టడం "గడి గురుజుల" వద్ద భారీ జాతీయ జెండాను (హై మస్ట్ నేషనల్ ఫ్లాగ్) ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ కొక్కెర వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ మహ్మద్ షాహిద్, ని కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల మున్సిపల్ సాధారణ సమావేశంలో పట్టణ గౌరవార్థం ఒక చోట అత్యంత ఎత్తైన జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ఎజెండాలోని 20వ అంశంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఆ జెండాను ఏర్పాటు చేయడానికి గడి గురుజుల ప్రాంతమే అత్యంత అనువైనదని వెంకటేష్ పేర్కొన్నారు. కోరుట్ల పట్టణ చరిత్రలో గడి గురుజులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే ఈ కట్టడం జాతీయ జెండా రంగులతో అలరారుతూ ప్రజలను ఆకట్టుకుంటోంది. ఇక్కడ హై మాస్ట్ ఫ్లాగ్ ఏర్పాటు చేయడం వల్ల ఆ చారిత్రక కట్టడానికి మరింత శోభ రావడమే కాకుండా, పట్టణానికి వచ్చే పర్యాటకులకు ప్రజలకు ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మున్సిపల్ పాలక వర్గం మరియు అధికారులు సానుకూలంగా స్పందించి, వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

## కాంగ్రెస్ హామీ చేసిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

**రాయికల్ మార్చి 16 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల మరియు పట్టణ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాయికల్ మండల, పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి మరియు ఆకుల మహేష్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాయికల్ పట్టణ కౌన్సిల్ సభ్యులు కల్లెడ ధర్మపురి, పురె శ్రీధర్, తోపారపు ప్రశాంతి--సురేష్, కూనారపు మానస--భూమేష్, వేముల మౌనిక--రాము, మాజీ ఫాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

రైతులకు రూ.15,000 రైతు బంధు ఇవ్వాలని, రైతు బోనస్ ప్రకటించాలని, మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించాలని, పెన్షన్లు రూ.4000కు పెంచాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని, అంబేద్కర్ అభయహస్తం కింద దళితులకు రూ.12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగ భృతి ఇవ్వడం, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించడం, కళ్యాణలక్ష్మి పథకం కింద మహిళలకు తులం బంగారం ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, కుర్మ మల్లారెడ్డి, మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, కూనారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లే నర్సయ్య, సింగనీ సతీష్, కార్యదర్శి చందా రమేష్, ఎస్టీ మోర్చా నాయకులు బనావత్ తిరుపతి, ఉపాధ్యక్షులు ఉడుత రవీందర్, కార్యదర్శి నల్లాల శేఖర్, సామల్ల సతీష్, హాపవత్ గంగాధర్, అదిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాకర్స్ సమస్యలపై వెంటనే స్పందన

**- రుద్రమదేవి స్టేడియంలో ట్రాక్ చదును**



**రామగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని స్థానిక రుద్రమదేవి స్టేడియంలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. స్టేడియం ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ అసమానంగా ఉండటం వల్ల వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతో, ఆయన ఆర్జీ-3 డీజీఎం (సివిల్) రాజేంద్ర కుమార్‌కు సమాచారం అందించారు. ఈ విషయాన్ని గుర్తించిన ఆర్జీ-3 యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకుని రాణి రుద్రమదేవి స్టేడియానికి వాటర్ ట్యాంకర్, రోలర్‌ను పంపించింది. వాటి సహాయంతో వాకింగ్ ట్రాక్‌ను చదును చేసి వాకర్స్‌కు అనుకూలంగా మారుస్తూ పనులు చేపట్టారు. దీంతో స్టేడియానికి వచ్చే వాకర్స్ సమస్యలు తీరడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి, అలాగే వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్‌కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై జీఎంల సమీక్ష సమావేశం



**రామగిర్, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** 2025--26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో అకౌంటింగ్ పరంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం--3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సంబంధిత అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డీజీఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సీ.జే. సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పూర్తి చేయాల్సిన పనులపై వివిధ గనులు, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులకు వివరించారు. జీఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి సమయం తక్కువగా ఉండడంతో అకౌంట్స్, రికవరీలు తదితర అంశాలను సమీక్షించి ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అలాగే వివిధ గనులు, విభాగాల నుండి పంపించాల్సిన బిల్లులు, అవసరమైన సమాచారాన్ని త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, రాజేంద్ర కుమార్, జనార్దన్ రెడ్డి, సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, పాపయ్యతో పాటు వివిధ గనులు, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బోరు మోటర్ బిగింపు

**గంభీరావుపేట మార్చు 16 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున ఒకటో వార్డు రెండో మూడోవార్డుల కు సంబంధించి సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద గల బావిలోకి వచ్చే నీరు మోటర్ పది రోజుల క్రితం కాలిపోగా వార్డు ప్రజలు వార్డు సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బోరు బావిలో నూతన మోటర్ బిగించారు. ఈ కార్యక్రమంలో ఈవో వినీల్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఏగదండి స్వామి పాల్గొన్నారు.





# వాకర్స్ సమస్యలపై వెంటనే స్పందన

**- రుద్రమదేవి స్టేడియంలో ట్రాక్ చదును**

**రామగిరి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని స్థానిక రుద్రమదేవి స్టేడియంలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. స్టేడియం ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ అసమానంగా ఉండటం వల్ల వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతో, ఆయన ఆర్జీ-3 డీజీఎం (సివిల్) రాజేంద్ర కుమార్‌కు సమాచారం అందించారు. ఈ విషయాన్ని గుర్తించిన ఆర్జీ-3 యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకుని రాణి రుద్రమదేవి స్టేడియానికి వాటర్ ట్యాంకర్, రోలర్‌ను పంపించింది. వాటి సహాయంతో వాకింగ్ ట్రాక్‌ను చదును చేసి వాకర్స్‌కు అనుకూలంగా మారుస్తూ పనులు చేపట్టారు. దీంతో స్టేడియానికి వచ్చే వాకర్స్ సమస్యలు తీరడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన సింగరేణి యాజమాన్యానికి, అలాగే వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్‌కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.





## పెండింగ్ బిల్లుల క్లియరెన్స్‌పై జీఎంల సమీక్ష సమావేశం

**రామగిర్, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** 2025--26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి కొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో అకౌంటింగ్ పరంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను త్వరితగతిన పూర్తి చేయాలని రామగుండం--3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సూచించారు. సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని సంబంధిత అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డీజీఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సీ.జే. సురేఖ అకౌంట్స్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పూర్తి చేయాల్సిన పనులపై వివిధ గనులు, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులకు వివరించారు. జీఎంలు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియడానికి సమయం తక్కువగా ఉండడంతో అకౌంట్స్, రికవరీలు తదితర అంశాలను సమీక్షించి ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. అలాగే వివిధ గనులు, విభాగాల నుండి పంపించాల్సిన బిల్లులు, అవసరమైన సమాచారాన్ని త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వోటు జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, రాజేంద్ర కుమార్, జనార్దన్ రెడ్డి, సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, పాపయ్యతో పాటు వివిధ గనులు, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాల తనిఖీ చేసిన తహసీల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట, మార్చి 16 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం నర్మా ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారము రోజున తహసిల్దార్ మారుతి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిస్టర్లు, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతుల విషయమై విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. నీటి వసతి ఇతరత సౌకర్యాల విషయమై పాఠశాల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారము భోజనము అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వసతి గృహం లోని వసతులు, అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ సత్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం



**పెద్దపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా నిలవాలని, ఈ కార్యక్రమంలో వచ్చే ప్రతి దరఖాస్తును సత్వరంగా పరిశీలించి పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, పాలనాధికారి బి.ప్రకాష్‌తో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ వివిధ శాఖలకు సంబంధించిన వినతిపత్రాలు సమర్పించారు. సుల్తానాబాద్‌కు చెందిన గెల్లు కేతమ్మ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓకు ఆర్డీవో గంగయ్య సూచించారు. అలాగే అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, దీనిపై పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇక ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పన్నులు చెల్లించకుండా నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరగా, సంబంధిత విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆర్డీవో గంగయ్య సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి పరిశీలనకు తీసుకున్నారు.

# జనగణన-2027ను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**పెద్దపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** జనగణన–2027 కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ అధికారులకు సూచించారు. భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జనగణన–2027 హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్‌కు సంబంధించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ మార్చి 16 నుంచి 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. మొదటి దశలో గృహాల వివరాలు, కుటుంబాల సమాచారం, మౌలిక సదుపాయాల స్థితి వంటి అంశాలను నమోదు చేయనున్నట్లు వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అధికారులు శిక్షణను పూర్తిగా వినియోగించుకుని విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల, మున్సిపల్ మరియు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం

**- అధికారులకు ఆర్డీవో గంగయ్య సూచన**

**పెద్దపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా నిలవాలని, ఈ కార్యక్రమంలో వచ్చే ప్రతి దరఖాస్తును సత్వరంగా పరిశీలించి పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, పాలనాధికారి బి.ప్రకాష్‌తో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తూ వివిధ శాఖలకు సంబంధించిన వినతిపత్రాలు సమర్పించారు. సుల్తానాబాద్‌కు చెందిన గెల్లు కేతమ్మ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓకు ఆర్డీవో గంగయ్య సూచించారు. అలాగే అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, దీనిపై పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇక ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పన్నులు చెల్లించకుండా నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరగా, సంబంధిత విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆర్డీవో గంగయ్య సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి పరిశీలనకు తీసుకున్నారు.



# రంగారావుపల్లి పంచాయతీ సిబ్బందిని ఘనంగా సత్కరించిన సర్పంచ్ దాసరి శంకరయ్య



**గంగాధర మార్చి 16:(ప్రజా జ్యోతి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులను సర్పంచ్ దాసరి శంకరయ్య సత్కరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికులు మరియు వాటర్ మెన్లను సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండనక, వాననక పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి అవసరమైన సామగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్యావ బహద్దూర్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన బోరు మోటర్ బిగింపు




**గంభీరావుపేట మార్చు 16 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున ఒకటో వార్డు రెండో మూడోవార్డుల కు సంబంధించి సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద గల బావిలోకి వచ్చే నీరు మోటర్ పది రోజుల క్రితం కాలిపోగా వార్డు ప్రజలు వార్డు సభ్యుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బోరు బావిలో నూతన మోటర్ బిగించారు. ఈ కార్యక్రమంలో ఈవో వినీల్ రెడ్డి, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఏగదండి స్వామి పాల్గొన్నారు.

# మార్చి 24లోపు ఎస్సీ యువత దరఖాస్తులు సమర్పించాలి

**పెద్దపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం మార్చి 24లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో 2025--26 వార్షిక ప్రణాళిక కింద పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల కింద పెద్దపల్లి జిల్లాకు మొత్తం రూ.4 కోట్ల 60 లక్షల వ్యయంతో 228 యూనిట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పథకాలలో భాగంగా 90 శాతం సబ్సిడీ, 10 శాతం బ్యాంకు రుణంతో రూ.1 లక్ష విలువ గల 100 ఎలక్ట్రిక్ టూ వీలర్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు రుణంతో రూ.3 లక్షల విలువ గల 71 ఎలక్ట్రిక్ త్రీ వీలర్ వాహనాలు, అలాగే రూ.7 లక్షల విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ సెట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉన్న పట్టాదారు పాస్‌బుక్ సమర్పించాలని సూచించారు. దివ్యాంగులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జత చేయాలని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులు మార్చి 24లోపు ష్ట్రజూం:ﬣ/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅరి(ష్ట్రజూం:ﬣ/స్త్రశీఎఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్



**గంగాధర మార్చి 16:(ప్రజా జ్యోతి):** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని 6వ మరియు 7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో రూ.15 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ దూలం కళ్యాణ్ తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్, ఉ గ్రామ ఉపసర్పంచ్ అన్నల్ దాస్ తిరుపతి, గ్రామ కార్యదర్శి చింతల మమత, 6వ వార్డు సభ్యులు తడగొండ స్వాతి,ఉఅజయ్,7వ గౌడ నరేష్, ఆడెపు శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, బొమ్మ కంటి శిరీషఉ కిషన్ మరియు వార్డు సభ్యులు, పాల్గొన్నారు. గంగాధర మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి మహిపాల్ రావు,బూరుగుపల్లి మాజీ సర్పంచ్ సాగి సంజీవరావు,గంగాధర మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి రాజిరెడ్డి, బీజేపీ మాజీ బూత్ అధ్యక్షులు, బూరుగుపల్లి గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# జనగణన-2027ను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**

**పెద్దపల్లి, మార్చి 16 (ప్రజాజ్యోతి) :** జనగణన–2027 కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ అధికారులకు సూచించారు. భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలుకు ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జనగణన–2027 హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్‌కు సంబంధించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిక్షణ మార్చి 16 నుంచి 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. మొదటి దశలో గృహాల వివరాలు, కుటుంబాల సమాచారం, మౌలిక సదుపాయాల స్థితి వంటి అంశాలను నమోదు చేయనున్నట్లు వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అధికారులు శిక్షణను పూర్తిగా వినియోగించుకుని విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల, మున్సిపల్ మరియు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిరిసిల్ల 10వ వార్డు చిన్న బోనాలలో కోతుల బెడదపై వినూత్న చర్యలు కౌన్సిలర్ వైష్ణవి నాగరాజ్ గౌడ్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 16 (ప్రజా జ్యోతి )**సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు చిన్న బోనాలలో గత కొన్ని నెలలుగా కోతుల బెడద తీవ్రంగా పెరిగి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కోతులు ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలు తీసుకెళ్లడం చిన్నపిల్లలను వృద్ధులను భయపెడుతూ వారిపై దాడి చేయడం గృహాలపై ఉన్న సామగ్రిని ధ్వంసం చేయడంవంటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతున్నాయని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నపిల్లలు ఈ సమస్య వల్ల భయాందోళనలకు గురవుతున్నారని గమనించిన 10వ వార్డు గౌరవ కౌన్సిలర్ శ్రీ బోల్గం వైష్ణవి నాగరాజ్ గౌడ్ గారు ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కోతుల బెడదను తగ్గించడానికి సాధారణ పద్ధతులు సరిపోవని గుర్తించిన ఆయన, వినూత్నమైన మరియు తక్షణ ఫలితాలను ఇచ్చే విధంగా ప్రత్యేకంగా ఒక ప్రణాళిక రూపొందించారు దీనిలో భాగంగా కోతులను భయపెట్టడానికి మరియు ఆ ప్రాంతం నుండి తరిమివేయడానికి గొరిల్లా మరియు చింపాంజీ వేషాలు ధరించిన వ్యక్తులను ఏర్పాటు చేసి వార్డు పరిధిలోని ప్రధాన వీధులు, కాలనీలు మరియు కోతులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు ఈ విధానం ద్వారా కోతులు భయపడి ఆ ప్రాంతం నుండి బయటకు వెళ్లేలా చేయడం జరిగింది. ఈ వినూత్న చర్య వల్ల కోతుల సంచారం తగ్గి ప్రజలు ఉపశమనం కలిగిందన్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీ బోల్గం వైష్ణవి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం తన ప్రాధాన్యత అని తెలిపారు పదవ వార్డు ప్రాంతంలో కోతుల బెడద వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చిన వెంటనే వాటిని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నామని చెప్పారు కోతుల సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అదే విధంగా సిరిసిల్ల మున్సిపాలిటీ అధికారులతో కూడా సంప్రదించి కోతుల నియంత్రణ కోసం మరిన్ని శాశ్వత చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు అవసరమైతే అటవీ శాఖ సహకారంతో కోతులను పట్టుకుని అడవుల్లో విడిచిపెట్టే చర్యలు కూడాలి తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కూడా కౌన్సిలర్ తీసుకున్న ఈ వినూత్న చర్యలను ప్రశంసిస్తూ తమ కృతజ్ఞతలు తెలిపారు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించడం మంచి నాయకత్వ లక్షణమని వారు పేర్కొన్నారు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రతి సమస్యకు సమయానికి స్పందిస్తూ సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి కృషి చేస్తాను.

## ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన



**ఇల్లందకుంట, మార్చి 16 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణారెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తమ డిమాండ్లను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, యువత తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే అర్హులైన నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వితంతువులు, వృద్ధులు మరియు ఇతర పేద వర్గాలకు అందాల్సిన పింఛన్లు సకాలంలో అందడం లేదని, పింఛన్ పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు భరోసా సకాలంలో చెల్లించడంతో పాటు సన్నవడ్లకు ప్రకటించిన బోనస్‌ను ఆలస్యం చేయకుండా అందించాలని కోరారు. అదేవిధంగా రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి రైతులకు ఆర్థికంగా ఊరటనివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల అమలులోనూ జాప్యం జరుగుతోందని వారు పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద □1,00,116 ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు. అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల □2,500 చెల్లిస్తూ వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలపై చొరవ తీసుకుని నిరుద్యోగ యువతి యువకుల సమస్యలు, వితంతువులు మరియు వృద్ధుల పింఛన్లు, ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు, మహిళల సంక్షేమం, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ ఇల్లందకుంట మండల శాఖ తరఫున విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, మురహరి గోపాల్, ఉప్పు దుర్గయ్య, సామ కర్ణాకర్ రెడ్డి, తుపాకుల సతీష్, పిట్టల రాజు, పలకల కిషన్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, చింతల ఐలయ్య, కొక్కుల దేవేందర్, మర్రి చుక్కాల్ రెడ్డి, గుత్తికొండ పవన్, నాగపూరి వంశీ, మాదాసు మొగిలి, ఎలావేణి శ్రీధర్, రాంబాబు, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బొప్పాపూర్ లో ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు

**ఎల్లారెడ్డిపేట మార్చ్ 16 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ఈరోజు సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. మొదటి దశలో మంజూరైన ఇండ్ల నిర్మాణంలో గృహప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన దీపిక శ్రీకాంత్, లాగల నీరజ వినోదులు నిర్మించుకునే ఇండ్లకు ఏఎంసీ చైర్మన్ సహారా బేగం, గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య చారి ,పంచాయతీ కార్యదర్శి మండల నాయకులు పద్మా రెడ్డి ,ఇంద్ర శ్రీనివాస్ రెడ్డి ,దత్తాత్రేగౌడ్ ,కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, మిట్టపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మారంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**కొనరావుపేట, మార్చి.16(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఎనిమిది లక్షలు గ్రామపంచాయతీ ద్వారా రెండు లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ,ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాషా ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న, నాయకులు శ్రీనివాస్ , రాములు, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

### చేయూత మిత్ర ఫౌండేషన్....



**ఎల్లారెడ్డిపేట మార్చు 16 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కిషన్ ఇటీ వల గుండెపోటుతో మృతిచెందగా ఆయన చిన్ననాటి మిత్రులు ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో 1997 -1998లో పదవ తరగతి కలిసి చదువుకున్న మిత్రులు 20000 ఆర్థిక సహాయం చేత మిత్ర ఫౌండేషన్ ద్వారా అందించారు. చేత మిత్ర ఫౌండేషన్ కు చెందిన మిత్రులు మృతుడు కిషన్ భార్య పిల్లలను ఓదార్చే ని 20000 రూపాల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, బాధ గోపి ,లతోపాటు పలువురు పాల్గొన్నారు

## గూడూరు గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సిద్ధుల బిక్షపతి



**ముస్తాబాద్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం రోజున సిద్ధుల బిక్షపతి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పుల్లూరి సంతోష్, చాకలి బాబు, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వంగూరి దిలీప్, చెక్కపెల్లి వెంకటేష్, కోడూరి మనీష్, ఎదునూరి శివతో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సిద్ధుల బిక్షపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో అన్ని వర్గాల మధ్య సౌహార్ద వాతావరణం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి



**కరీంనగర్ టౌన్ మార్చి 16( ప్రజా జ్యోతి )**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో 30% నిధులు కేటాయిస్తేనే విద్యాభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వం గమనించి తక్షణమే ఆ దిశగా ప్రయత్నము చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగాన్ని ఎంతో అభివృద్ధి చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాటలకి పరిమితం అయ్యిందని చేతలతో ఇప్పుడు 30% నిధులు కేటాయించి చిత్తశుద్ధిని చాటుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం




**చొప్పదండి ,మార్చి 16 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సోమవారం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చెల్మెడ ఆనందరావు హాస్పిటల్ సౌజన్యంతో 25 మంది ప్రముఖ డాక్టర్ లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించి, గర్భకోశ వ్యాధులను గుర్తించడానికి తగిన పరీక్షలు చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ , మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఏసీబీ వలలో సూపరింటెండెంట్



**కరీంనగర్ క్రైం, మార్చి 16, ప్రజాజ్యోతి:**
కరీంనగర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఈగల మధుసూధన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో సోమవారం చిక్కాడు. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుంచి శాఖాపరమైన పనుల కోసం మామూళ్లు తీసుకుంటున్నట్టు సమాచారం రావడంతో అధికారులు విచారణ చేపట్టారు.నేరుగా నగదు తీసుకోకుండా భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లోని ఖాతా ద్వారా, యూపీఐ లావాదేవీల రూపంలో డబ్బులు స్వీకరిస్తున్నట్టు గుర్తించారు. బ్యాంకు లావాదేవీల పరిశీలనలో 2022 సెప్టెంబర్ 15 నుంచి 2023 ఫిబ్రవరి 20 వరకు ఆ ఖాతాలో రూ.14.77 లక్షల మేర లావాదేవీలు జరిగినట్టు తేలింది.పెండింగ్ ఫైళ్ల పరిశీలన, ఆమోదాల కోసం లంచాలు తీసుకున్నట్టు ప్రాథమికంగా నిర్ధారణకు రావడంతో ఏసీబీ అధికారులు మధుసూధన్‌పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నిందితుడిని వైద్య పరీక్షల అనంతరం కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్టు అధికారులు తెలిపారు.

## కొత్తపల్లి ఎస్.హెచ్.ఓగా ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్

**కరీంనగర్ క్రైం,మార్చి 16,ప్రజాజ్యోతి:**
2023 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్ అధికారి సోహం సునీల్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ)గా సోమవారం నియమితులయ్యారు. శిక్షణలో భాగంగా ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించారు.ప్రస్తుతం కరీంనగర్‌లో ట్రైనీ ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తున్న సోహం సునీల్, క్షేత్రస్థాయిలో పోలీసు యంత్రాంగం పనితీరును అర్థం చేసుకోవడానికి మూడు నెలల పాటు కొత్తపల్లి ఎస్.హెచ్.ఓగా సేవలందించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ శిక్షణ కొనసాగనుంది.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఫల్యం కారణంగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు

**కరీంనగర్/చిగురు మామిడి/మార్చ్ 16, ప్రజా జ్యోతి న్యూస్**
ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ బాంబు దాడులను కేంద్ర బిజెపి ప్రభుత్వంఖండించాలని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందే స్వామి,సీపీఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని,గ్యాస్ కృత్రిమ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ కాళీ సిలిండర్ లతో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తూ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరా తగ్గి, ధరలు సామాన్యుడికి భారంగా మారాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలని,యుద్ధ వాతావరణం పేరుతో కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులు,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతుందని మండిపడ్డారు.గ్యాస్ కొరతను నివారించి,పాత ధరలకే సిలిండర్లను అందించాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ పరిణామాలను అంచనా వేయడంలో కేంద్రం బీజేపీ ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నాయకులు విమర్శించారు.రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా గ్యాస్ గోదాముల వద్ద ప్రజలు క్యూలో ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హోటల్,హాస్టల్లో గ్యాస్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు.యుద్ధలతో ప్రాణ నష్టం జరుగుతుందని,దీంతో సామాన్యుడు పై పెనుబారం పడుతుందని చెప్పారు.సిపిఐ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో



వాహనాలు నిలిచిపోయాయి.ఎస్సై పృధ్వీధర్ గౌడ్ అక్కడికి చేరుకొని సిపిఐ నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,నాయకులు గూడెం లక్ష్మి, అందే చిన్నస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మావురపు రాజు,గందె కొమురయ్య,కయ్యం తిరుపతి,ఉస్మాన్ పాషా,అనువోజు జనర్దన్,నేరెళ్ల మొండయ్య,కోతి కనుకయ్య,చందబోయిన కనుకయ్య,మ్యాదరి పోచయ్య, వంగ మల్లయ్య,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తండ్రి మృతితో కష్టాల్లో పడిన కుటుంబానికి గ్రామ యువత అండ

**-- కుమార్తె భవిష్యత్తుకు**

**రూ.92,100 డిపాజిట్**

**ముస్తాబాద్, మార్చ్ 16 ( ప్రజా జ్యోతి ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన అనమేని అంజయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి గ్రామ యువత అండగా నిలిచింది. అంజయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా కుమార్తె అంగవైకల్యంతో ఉండటంతో కుటుంబ భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన 2001--2002 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా 10వ తరగతి సహపాఠులు కలిసి రూ.33,000 సేకరించగా, సీతారామాంజనేయ ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు రూ.39,100, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రూ.20,000 అందజేశారు. సేకరించిన మొత్తం రూ.92,100ను అనమేని సహస్ర తండ్రి ఆంజనేయులు పేరుపై పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు.



ఈ కార్యక్రమంలో 10వ తరగతి బ్యాచ్ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ మద్దతు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలి: ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన



**ముస్తాబాద్, మార్చ్ 16( ప్రజా జ్యోతి ):**
గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నాలుగు నెలలుగా జీతాలు అందకపోవడంతో సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తాము రోజువారీగా గ్రామంలో శుభ్రత పనులు, ఇతర సేవలు నిర్వర్తిస్తున్నప్పటికీ జీతాలు ఆలస్యంగా రావడం వల్ల కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎంపిడిఓ లచ్చాలుకు వినతిపత్రం అందజేశారు. జీతాలు చెల్లించకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## బుగ్గ వాగులో పడిపోయిన ట్రాక్టర్.. డ్రైవర్‌కు గాయాలు

**ముస్తాబాద్, మార్చి 16 ( ప్రజా జ్యోతి ):**



ముస్తాబాద్ సమీపంలోని బుగ్గ వాగు వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కామారెడ్డి వైపు వెళ్తున్న ఓ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించే సమయంలో ఎదురుగా ముస్తాబాద్ వైపు వస్తున్న ట్రాక్టర్‌కు అకస్మాత్తుగా కట్ ఇచ్చింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ట్రాక్టర్ బుగ్గ వాగులో పడిపోయింది.ఈ ఘటన సమయంలో ట్రాక్టర్‌లో డ్రైవర్ ఒక్కడే ఉండగా అతనికి గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన డ్రైవర్‌ను బయటకు తీసి చికిత్స కోసం తరలించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.